పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# సమ్సోను, పరాక్రమము గల దేవుని బలాఢ్యుడు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Lyn Doerksen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2014 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

చాలాకాలం క్రితం ఇశ్రాయేలు దేశములో మనోహ అనే మనుష్యుడు జీవించాడు. అతనికి అతని భార్యకు పిల్లలు కలుగలేదు. ఒకదినాన్న దేవుని దూత మనోహ భార్యకు ప్రత్యక్ష్యమై "నీవు గర్భవతివై ఒక ప్రత్యేకమైన బిడ్డను కంటావు" అని చెప్పాడు.



జరిగిన ఈ అద్భుతమైన విషయాన్ని ఆమె తన భర్తతో చెప్పింది. అప్పుడు మనోహ "నా ప్రభువా, నీవు పంపిన దైవజనుడు మరలా మాయొద్దకు వచ్చి పుట్టబోవు బిడ్డకు మేమేమి చేయవలెనో మాకు నేర్పించు" అని దేవునికి ప్రార్థించాడు.





అప్పుడు దూత మనోహాతో – పుట్టబోవు బిడ్డ
తలవెండ్రుకలను ఎప్పుడూ కత్తిరించగూడదు,
అతడు మద్యమును ఎన్నడూ ముట్టకూడదు,
అపవిత్రమైనది ఏదియు తినకూడదు.
ఇశ్రాయేలీయులకు న్యాయము తీర్చుటకు దేవుడు
అతనిని ఎన్నుకొనియున్నాడు అని చెప్పాడు.





ఇశ్రాయేలీయులు దేవునిని విసర్జించడం వలన
దేవుడు వారిని తమ శత్రువులైన ఫిలిష్తీయులకు అప్పగించాడు.
తమకు కలిగిన బాధను బట్టి వారు దేవునికి ప్రార్థించగా వారిని
విడిపించుటకు దేవుడు ఈ గొప్ప పరాక్రమశాలిని పంపించాడు.

మనోహ భార్య ఒక కుమారుని కని అతనికి సమ్సోను అను పేరు పెట్టింది. ఆ బాలుడు పెరిగి పెద్దవాడయ్యాడు, దేవుడు ఆ బాలుని ఆశీర్వదించాడు. దేవుని ఆత్మ అతని మీదికి బలముగా వచ్చి అతడు గొప్ప శక్తిమంతుడయ్యాడు. ఒక రోజు సమ్సోను తన చేతులలో ఏమియు లేకపోయినను సింహమును చీల్చి చంపివేశాడు.





కొంతకాలమైన తరువాత ఆ సింహపు
కళేబరము మీద తేనెటీగలు పెట్టిన తేనెను తిన్నాడు.



సమ్సోను తన స్నేహితులకు ఒక విప్పుడు
కథను వేశాడు. అదేమిటంటే "బలమైనదానిలోనుండి
తీపి వచ్చింది, తినుదానిలోనుండి తిండి వచ్చింది".



ఎవరుకూడా ఈ విప్పుడు కథయొక్క
భావమును చెప్పలేకపోయారు. కాని సమ్సోను
భార్య ఆ విప్పుడుకథ భావమును సమ్సోను స్నేహితులకు
తెలిపింది. అందుకు సమ్సోను తన భార్యపై చాలా కోపించాడు.

తన భార్య తన స్నేహితునికి ఇవ్వబడినదన్న సంగతిని తెలుసుకొన్నప్పుడు సమ్సోనుకు మరింత కోపం వచ్చింది. అందుకు సమ్సోను ప్రతీకారం తీర్చుకొన్నాడు. ఎలాగంటే అతడు మూడువందల నక్కలను పట్టుకొని వాటి తోకలను కట్టివేసి ఆ తోకల మధ్యలో దివిటీలు వెలిగించాడు.



ఆ నక్కలను ఫిలిష్తీయుల గోధుమచేలలోకి పంపి వారి పంటను నాశనము చేశాడు.



ఇప్పుడు సమ్సోనును చంపుటకై ఫిలీష్తీయులు దండుతో వచ్చారు. యూదావారు సమ్సోనును త్రాళ్లచేతకట్టి  ఫిలీష్తీయులవద్దకు తీసుకువచ్చారు.



అప్పుడు  దేవుని ఆత్మ సమ్సోను  మీదికి బలముగా రాగా గాడిదయొక్క పచ్చి దవడ యెముకతో వెయ్యిమంది ఫిలిష్తీయులను చంపాడు.



సమ్సోను గాజాలో ఉన్నప్పుడు అతనిని చంపుటకు ఫిలిష్తీయులు రాత్రి అంతా పొంచిఉన్నారు. కాని సమ్సోను మధ్యరాత్రి లేచి పట్టణపు తలుపులను వాటి రెండు ద్వారబంధములను ఊడబెరికి వాటిని తన భుజములపై పెట్టుకొని తీసుకుపోయాడు.



సమ్సోను దేవునికి విధేయత చూపినంతకాలం దేవుడు అతనికి మహా శక్తిని ఇచ్చాడు. కాని ఒక రోజు సమ్సోను తన శక్తి యొక్క రహస్యమును వేశ్యయైన దెలీలాకు చెప్పాడు. సమ్సోనును పట్టుకొనుటకై  ఫిలిష్తీయులు ఆమెను గూఢచారిగా నియమించారు. ఆమె ఒక మంగలివాడిని పిలిపించి సమ్సోను నిద్రలో ఉన్నప్పుడు అతని వెంట్రుకలను కత్తిరించింది.





ఫిలిష్తీయులు వచ్చి
సమ్సోనును పట్టుకొని
బంధించి అతని కన్నులను
ఊడదీసారు. సమ్సోనును
అతని శక్తి విడిచిపెట్టింది.



గ్రుడ్డివాడిగా, బలహీనుడిగా
మారి సమ్సోను ఫిలిష్తీయులకు
బానిస అయ్యాడు. దేవుని
సేవకుడైన  సమ్సోనును
ఫిలిష్తీయులు అవహేళన
చేశారు.

తమ శత్రువైన సమ్సోనును తమ
దాగోను దేవత (చేప దేవత) తమకు
అప్పగించినదని ఫిలిష్తీయులు
తమ దేవతను స్తుతించారు.
దాగోను దేవాలయములో తిని
త్రాగుచూ తమ దేవతకు
సమ్సోనును బలి యిచ్చుటకు ఒక
పండుగను ఆచరించుటకు వారు
కూడుకొన్నారు. అందరి మధ్యకు
సమ్సోనును తీసుకువచ్చి
పరిహాసము చేశారు.



ఒక బంటు సమ్సోనును గుడికి ఆధారముగా ఉన్న స్తంబములను పట్టుకొని ఆనుకొనేలా చేశాడు. అక్కడ సుమారుగా గుడి కప్పుమీద మూడువేలమంది, ఇంకా దేవాలయములో చాలామంది ఫిలిష్తీయులు కూడి సమ్సోనును ఎగతాళి చేశారు.



సమ్సోను తలమీద మరలా వెంట్రుకలు మొలవడం మొదలుపెట్టాయి. అప్పుడు సమ్సోను దేవునికి ఇలా ప్రార్థించాడు- "దేవా, దయచేసి యీసారి మాత్రమే నన్ను బలపరచుము, నా రెండు కన్నుల నిమిత్తము ఫిలీష్తీయులపై ఒక్కసారే పగతీర్చుకోనివ్వు."



దేవుడు సమ్సోనుకు శక్తిని మరలా ఇస్తాడా?
ఈ అసాధ్యమైన పనిని సమ్సోను చేయగలడా?
అవును! అవును! తన బలమంతటిని
కూడదీసుకొని సమ్సోను ఆ గుడికి
ఆధారముగా ఉన్న స్తంబములను
పట్టుకొని పడద్రోశాడు. దాగోను
దేవాలయపు స్తంబములు కూలి
ఫిలిష్తీయులందరూ
వారితో పాటు
సమ్సోను కూడా
మరణించాడు.



సమ్సోను, పరాక్రమము గల దేవుని బలాఢ్యుడు

ఈ కథను మనము బైబిలులో

న్యాయాధిపతులు **13-16** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.